

# క్షమించాననండి మాష్టారూ!!

**బాల్కనీలో** నిలబడి ఇంటి ముందున్న తోట వైపు దృష్టి సారించాను. తెల్లని రోజాలు అస్తమయ సూర్యుని బంగారు కాంతిలో తడిసి స్నానం చేస్తున్నాయి. గుబురుగా పెరిగిన నందివర్ధనం చెట్టుమీది పూలు నీలాకాశంలోని నక్షత్రాల లాగా ప్రకాశిస్తున్నాయి. పసిడి ముద్దల లాంటి బంతులు, చేమంతులు అరుణారుణ కాంతిలో కలకల లాడుతున్నాయి. నిండుగా పూసిన మందార మొగ్గ మనోహరంగా ఉన్నది. విరగ బూసిన జాజిపందిరి పగలబడి నవ్వే పడతిలాగా ఉంది. ఈ మనోజ్ఞమైన సంధ్యా సమయాలు తోట వంక చూస్తూ గడపడం నా కిష్టం. శ్రీవారు ఉన్నప్పుడు నాకు తీరిక దొరకదు. ఆయన క్యాంపు వెళ్ళడంతో ఏమీ తోచక బాల్కనీలోకి వచ్చాను.

మా పెద్దబ్బాయి మాధవ్ చేమంతి మడిని ఆనుకుని ఉన్న క్రోటన్స్ గుబురు దగ్గర కుర్చీ వేసుకు కూర్చుని నేను అప్పజెప్పుకుంటానన్న 'వర్డ్స్‌వర్త్' వ్రాసిన 'డాఫోడిల్స్' కాబోలు చదువుతున్నాడు. వాడు కూర్చున్న తావుకు, చదివే పాఠానికి సరిపోయింది. ఈ ఏడు వాడినెలాగైనా స్కూలులో మొదటివాడుగా రప్పించాలి. ఆయనకు పిల్లల చదువు గొడవే పట్టదు. ఏమైనా అంటే, "చదువుకున్న, తెలివైన దానివి నీవుండగా నే నెందుకు ఆ బాధ్యత తీసుకోవడం? చదువుకున్న తల్లి గురువైతే వందమంది గురువుల విలువ చేస్తుందిట" అంటూ నా నోరు మూసేస్తారు. రెండవ అబ్బాయి రమణ, కల్యాణి ఇంకా చిన్నపిల్లలే. ఆ మూడు చక్రాల సైకిలుతో ఎలా తంటాలు పడుతున్నారో! వాళ్ళ అల్లరి చూస్తే ముద్దొచ్చింది. నవ్వు ఆగలేదు.

ఇంతలో గేటు చప్పుడయింది. పాతికేళ్ళ యువకుడు తలుపు తీసుకుని లోపలికి వచ్చాడు. చుట్టూ కలయచూసి మాధవ్ చదువుకుంటున్న చోటికి వెళ్ళాడు. ఏమడిగాడో ఏమో వాళ్ళిద్దరూ మాట్లాడుకొంటూ ఇంటివైపు

వస్తున్నారు. 'నేనింక ఇక్కడే నిలబడితే బాగుండదు. కిందకువెళ్ళి, వచ్చిందెవరో చూడాలి' అనుకుంటూ మేడ దిగి వరండాలోకి వచ్చాను. ఆ వచ్చిన సూటు వాలా అమాంతం నా కాళ్ళదగ్గకుని నమస్కారం చేశాడు.

ఆశ్చర్యపోయిన నేను తెప్పరిల్లడానికి క్షణం సేపు పట్టింది.

"మీరు. . .!" అన్నాను తడబడుతూ. అతను చిరునవ్వు నవ్వాడు.

"నన్ను గుర్తించలేదా, మాస్టారూ? నేను మీ శిష్యుణ్ణి—రామకృష్ణని" అన్నాడు. నా కళ్ళు ఆనందంతో మిలమిలా మెరిశాయి.

"ఎంత మారిపోయావు, రామకృష్ణా! అప్పుడు కాస్తంత ఉండేవాడివి. గుర్తుపట్టలేకపోయాను, సుమా! ఇప్పుడేంచేస్తున్నావు?" అని అడిగాను.

"ప్రస్తుతం ఎమ్. డి. పూర్తిచేశాను, మాస్టారూ, నన్నీఊరికి డి.ఎమ్.ఓ.గా వేశారు."

నా కళ్ళు ఆనంద బాష్పాలు నింపుకున్నాయి, నా అభిమాన శిష్యుడు ఇంత పెద్దవాడై గొప్ప ఉద్యోగస్థుడయినందుకు. నా శిష్యులందరినీ పేరు పేరునా అడిగాను. ఎవరెవరేంచేస్తున్నారో కనుక్కున్నాను. నా స్మృతి కొన్ని సంవత్సరాలు వెనక్కు మళ్ళింది. నా ఉద్యోగపు తొలి అనుభవాలు, ఆ రోజుల్లో నే ననుభవించిన ఆనందం, నా శిష్యుల ఆదరాభిమానాలు జ్ఞప్తికి వచ్చి నా కన్నులు చెమ్మగిల్లాయి. రామకృష్ణా, నేనూ గంటసేపు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. మా పిల్లలు ముగ్గురినీ రామకృష్ణకు చూపించాను. గబగబా లోపలికి వెళ్ళి గంట సేపట్లో వంట అయిందనిపించాను.

రామకృష్ణనూ, పిల్లలనూ భోజనానికి లేవమన్నాను. రామకృష్ణచేత కొసిరి కొసిరి తినిపించాను. నా వంటకాలు మెచ్చుకుంటూ ఎంతో ఆప్యాయంగా తిన్నాడు. భోజనంచేస్తూ రామకృష్ణ అన్న ఒక్క మాట నన్ను ముగ్ధురాలిని చేసింది. "విజ్ఞానప్రభలు విదజల్లి మనస్సులు తీర్చిదిద్దటంలో మానసిక శాస్త్రవేత్తలు, సిద్ధహస్తులు అయినమీరు—ఆప్యాయంగా ఈ అమృతాన్ని తినిపించడంలో అమ్మని మరిపిస్తున్నారు." రామకృష్ణ అన్న ఈ మాటకు నా ఒళ్ళు పులకరించింది. భోజనాలయాక బాల్కనీలోకి చేరాము. వెన్నెట్లో కుర్చీలు వేసుకుని కూర్చున్నాము.

నేను ఉద్యోగంచేసిన రోజులు ఎంత మధురమైనవి! అప్పుడే కాలేజీ వదిలిన నేను హైస్కూలు వాతావరణంలోకి కొత్తగా టీచరు హోదాతో భయం భయంగా అడుగుపెట్టాను. నాలుగు సంవత్సరాలు కాలచక్రంలో ఎలా తిరిగిపోయాయో గుర్తించలేనంతగా గడిచిపోయాయి. స్కూలును ఇంక ఏడాదికి విడిచివచ్చేస్తాననగా శ్రీవారితో జీవితం ప్రారంభ మయింది. అప్పుడు నాకు మెరికల్లాంటి విద్యార్థులు చాలామంది ఉండేవారు. వాళ్ళందరూ నన్నెంతో ప్రేమతోనూ, ఆదరాభిమానాలతోనూ చూచేవారు. చివరకు

మానుషజన్మ ఎత్తిన తరువాత సుఖదుఃఖాల నుంచి విముక్తి చెందడం కేవలం ఆ జన్మ అంతం కావడంతో మాత్రమే. ఇది అందరికీ వర్తించేది; అందరికీ అనుభవంలోనికి వచ్చేదీను. కనుక సమాధానపడి బ్రతకడం సులభం. వాటిని ఇతరులకు అంటగట్టితే అసహనం, ద్వేషం జనిస్తాయి. ప్రతీకార వాంఛ లోబరచుకొంటుంది. వివేకంతోపాటు జీవితమూ నాశనం అవుతుంది.

నేను ఉద్యోగం మానేసి కాపరానికి వచ్చే ముందు వాళ్ళూ, నేనూ కూడా చెప్పలేనంతగా బాధపడ్డాము. అప్పుడు రామకృష్ణ నా విద్యార్థి. చాలా తెలివైనవాడు. నాకు అప్పుడే తెలుసు, ఇతను ఏనాటికైనా పెద్ద ఉద్యోగస్థుడు కాక తప్పదని. గత స్మృతులలోకి పోయిన నా మనస్సు రామకృష్ణ వేసినప్రశ్నతో ఈ లోకంలోకివచ్చింది.

"మాస్టారూ! మీ దగ్గరకు ఒక సందేహనివృత్తికోసం వచ్చాను."

విస్మయంగా రామకృష్ణ ముఖంలోకి చూచాను. నాకు నవ్వు వచ్చింది. "బాబూ, విజ్ఞానధనుడివి అయ్యావు. ఇంకా నా దగ్గర తీర్చుకోదగ్గ సందేహం ఏముంది?" అన్నాను.

"ఉంది, మాస్టారూ, ఉంది. నేను చదువుకునే రోజుల్లోనే అడుగుదామనుకునే వాడిని. కానీ అప్పుడు నాకు ఉండే భయ సంకోచాలు అడగకుండా చేశాయి." రామకృష్ణ కళ్ళలో కుతూహలం వెన్నెల వెలుగులో స్పష్టంగా కనిపించింది. ఆశ్చర్యంగా అతని వంక చూచాను.

"అడుగు బాబూ, నీ సందేహం ఎలాటిదైనా తప్పక తీరుస్తాను" అన్నాను.

రామకృష్ణ చెప్పడం మొదలుపెట్టాడు. "మాస్టారూ, గుర్తుందా? ఒకరోజున నేను వెనక బెంచీలో రాజాతో చేరి విపరీతంగా అల్లరి చేస్తున్నాను, మీరు చెప్పేపాఠం వినకుండా. నన్ను దగ్గరకు పిలిచి బెత్తంతో కొట్టారు. గంటఅయి వెళ్ళబోయేముందు 'రామకృష్ణా! లాబొరేటరీకి రా!' అని పిలిచారు. ఇంకా తిడతారేమోనని భయపడుతూ మీ గదికి వచ్చాను. అప్పుడు నన్ను దగ్గరకు తీసుకుని, 'బాబూ, ఇంకెప్పుడూ అల్లరి చెయ్యవు కదూ?' అన్నారు. ఆ రోజు మీ వెచ్చటి కన్నీళ్ళు నా ముఖంమీద పడటం నా కిప్పటికీ జ్ఞాపకముంది, మాస్టారూ!...

"ఏ మాస్టారైనా కొట్టడం ఎరుగుదునుగానీ, మీలాగా బాధపడడం చూడలేదు, మాస్టారూ! ఆ రోజునుండీ మీరు ఎందుకు అంత బాధపడ్డారో తెలుసుకోవాలని ఉండేది. నేను అప్పటికి చాలా చిన్నవాడిని. అడిగితే ఏమనుకుంటారో అనే సంకోచంతో అడగలేక ఊరుకున్నాను. అప్పటికీ ఇప్పటికీ నా కుతూహలం అలాగే ఉంది. నా సందేహం నివృత్తి చెయ్యరా, మాస్టారూ?"

రామకృష్ణ అడిగిన ప్రశ్నకు నా హృదయం కలుక్కుమంది. మనస్సంతా పరితాపంతో నిండి హృదయంభారమైపోయింది. కళ్ళముందు వికటాట్టహాసం చేస్తున్న కృష్ణశాస్త్రి మాస్టారూ, జాలిగా నావంకే చూస్తున్న కాళిందీ కనిపించారు. అప్రయత్నంగా నా కళ్ళల్లో అశ్రువులు నిండిపోయాయి. 'నేను చేసిన పాపం చెబితే కొంతవరకు పోతుందేమో? నా హృదయాన్ని కెలికి బాధపెడుతున్న ఈ బాధ, నా గాథ బయటకు చెబితే కొంతవరకు ఉపశమిస్తుందేమో?' బాష్పలోచనాలు పైకెత్తి రామకృష్ణను చూచాను. అతను ఆదుర్దాగా నా వంకే చూస్తున్నాడు.

**గుడిపాటి శాంతాదేవి**

సంవత్సరాలుగా నన్ను బాధపెడుతున్న వ్యథాభరితమైన గాథ జీరవోయిన గొంతుగుండా బయటకు వచ్చింది.

దుఃఖంతో పూడుకుపోతున్న కంఠాన్ని సవరించుకొని చెప్పడం మొదలుపెట్టాను.

"బాబూ! పిల్లల హృదయం అద్దంలాగా స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటుంది. అద్దంలాగానే సున్నితమైనది కూడా. సున్నితంగా చూడకపోతే అద్దంలాగానే బద్దలయిపోతుంది. హృదయం పగిలిందా, అతికించడంమనతరంకాదు. అంతేకాదు. పగిలిన అద్దంలో ప్రతిబింబం వికృతంగా కనిపించినట్లే విరిగిన హృదయంలో వ్యక్తిత్వం చోటు చేసుకుంటుంది. అప్పుడు పరిణామాలు భయంకరంగా ఉంటాయి.

"నేను అందరిలాగానే సౌందర్యాన్ని ప్రేమిస్తాను. తెలివితేటలను ప్రశంసిస్తాను. మంచితనాన్ని మెచ్చుకుంటాను. ఇన్ని గుణాలు ఒక్కచోట చేరి ముద్దగట్టి మూర్తీభవిస్తే ఆ వ్యక్తిత్వాన్ని ఊహించ నవసరంలేదు. అలాటి వ్యక్తిని సృష్టించిన బ్రహ్మను మెచ్చుకోక తప్పదు. అందుకే మా కృష్ణశాస్త్రి మాస్టారంటే నాకు అంత ఇష్టం.

"మా కృష్ణశాస్త్రి మాస్టారి వ్యక్తిత్వం కొండంత బ్రహ్మాండమైనది. హృదయం సముద్రమంత లోతు. ఏమీ తెలియని పసివయస్సులో నేను ఆలోచించకుండా చేసిన ఒక పాడుపని ఒక అమాయకురాలి జీవితాన్ని నాశనం చేయడమే కాక, మాస్టారి జీవితాన్ని కూడా బలిగొంది. ఒక్కొక్కసారి ఆలోచిస్తే నాదీ తప్పుకాదు— అనిపిస్తుంది." అవిరామంగా వస్తున్న అశ్రువులను చీర చెంగుతో తుడుచుకుని తిరిగి చెప్పడం మొదలు పెట్టాను.

"నా అనుభవం నా కొక పాఠం నేర్పింది, బాబూ! పసిపిల్లల మనస్సులు బాధపడేటట్లు చెయ్యకూడదు. పక్షపాతం చూపి ద్వేషం నేర్పకూడదు. ఊహించని వింత పరిణామాలువస్తాయి. ఈ నా బాల్య కథ పూర్తిగా వింటే నిన్ను కొట్టిన నాడు నే నెందుకంతలా బాధపడ్డానో నీకే

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఉచిత చికిత్స
బొల్లి వగైరాలకు
మేము ఒక బుడ్డి మందు
ఉచితంగా యిస్తాము
వాడి చూడండి.
ARUN PHARMACY, N.22
P. O. Katrisarai (Gaya)

రోజంతా తాజాగా ఉండుటకు
మీ కుటుంబములోని వారందరికీ సొంపైనదీ
అన్నిటికీ పనికివచ్చే ప్రోటెక్స్ టాల్క్










ప్రోటెక్స్ పౌడరు మనోహరమైన సువాసన గలది మరియు శ్రేష్ఠమైనది. ఈ పౌడరు కుటుంబములోని వారందరూ ఉపయోగించుటకు దివ్యముగా ఉంటుంది. దీనిని వాడుకొని ఆడవారు సుస్మితమైన సువాసన వెదజల్లుతూ ఉత్సాహముతో ఉంటారు, చెలాకైన మగవారు సేదదేరి ఉపశమనము పొందుతారు, పిల్లలు హాయిగా, సంతోషముగా ఉంటారు. ప్రోటెక్స్ మిమ్మల్ని రోజంతా తాజాగా మరియు సౌఖ్యముగా ఉండేలా ఉంచుతుంది. మీకు ఎంతో పొదుపు చేకూరుస్తుంది కూడా.

పిల్లల మృదువైన చర్మమునకు హాయినిస్తుంది

ఎండ గాడ్పులనుండి రక్షనిస్తుంది

నేడే ఒక డబ్బాను కొనుక్కోండి!
ప్రోటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాల్కం పౌడరు

# క్షమించావనండి, మాస్టారూ!

తెలుస్తుంది.

* * * *

అప్పటికి నాకు పధ్నాలుగేళ్ళ వయస్సు. అప్పుడే హైస్కూలుకి వచ్చాను. ప్రపంచమంటే అప్పుడు—నాకు అర్థంకాని ఒక మహాకావ్యం. జీవితమంతా వసంతఋతువు అనుకునేవాణ్ణి. ప్రపంచంలోని మనుష్యులందరూ నాలాగా చిలిపిగా, అందంగా గంతులు వేసే పాపలు అనుకునేవాణ్ణి. వయస్సుతోపాటే నా మనస్సుకు ఎన్నో పిచ్చి పిచ్చి ఆలోచనలు, అర్థంకాని ఆనందం, సౌందర్యమంటే వెర్రి ప్రేమ!

ఆ సమయంలో నాకొక నేస్తం దొరికింది. ఆమె మా హెడ్‌మాస్టరుగారి అమ్మాయి, కాళింది. తెల్లని పాలరాతివంటి శరీరఛ్ఛాయతో, అందమైన పెద్ద కళ్ళతో, మోకాళ్ళదగ్గరకు వచ్చిన జడతో నడుస్తుంటే అప్సరస భూలోక విహారానికి వచ్చినట్లుండేది. ఇంత అందం ఇచ్చిన దేవుడు తెలివితేటలు శూన్యంచేశాడు. ప్రతిపాఠమంతా అమాయకంగా, భయంగా, ఆశ్చర్యంగా చూచేది. కానీ, కాళింది అంటే నాకు పరమఇష్టం. ఆ ఇష్టాన్ని మాటల్లో నిర్వచించలేను బహుశా నాలోని సౌందర్యారాధన కాళింది అంటే అంతలా ఇష్టపడేటట్లు చేసిందేమో!

నా గురించి చెప్పాలంటే వేరొక సామాన్యమైన అందగాణ్ణి. కానీ అద్భుతమైన తెలివితేటలని ప్రతి మాస్టారూ మెచ్చుకొనే వారు. ప్రతి సబ్జెక్టులోనూ నాదే ఫస్టుమార్కు. ఆటలు, వక్తృత్వాలలో కూడా ఎవరికీ బహుమతి పోనిచ్చేవాణ్ణి కాదు. ఆ సమయంలో నాలో అహం తలెత్తింది. ప్రతి మాస్టారూ నన్నే మెచ్చుకోవాలనుకునే వాణ్ణి. నా అంత తెలివిగలవారు లేరని గర్వపడేవాణ్ణి.

మా కృష్ణశాస్త్రి మాస్టారికి అప్పటికి పాతికేళ్ళ వయస్సుకూడా ఉండదేమో? ఆయనలో ఒకులందరూ మెచ్చుకునే మంచిగుణాలుండేవి. ఎంత సద్గుణాలు లేకపోతే ఆయనను హెడ్ మాస్టారు స్కూలుకు వచ్చిన ప్రథమంలోనే స్కూలుఫైనలు టీచరుగా నియమిస్తారు!

హెడ్‌మాస్టర్ మీద తిరుగబడ్డ పెద్ద పెద్ద కొమ్ములు తిరిగిన రౌడీ విద్యార్థులుసహితం మాస్టారును చూస్తూనే, "నమస్కారం, మాస్టారూ" అని జారుకునే వారు. మాస్టారి ఉన్నత వ్యక్తిత్వానికి అనేక నిదర్శనాలు. ఉదాహరణకు రెండు సంఘటనలు చెబుతాను. వాటిని బట్టి నీవే అర్థంచేసుకోగలవు.

ఆ రోజు స్కూలులో సంవత్సరాంతం పరీక్షలు జరుగుతున్నాయి. నే నప్పుడు మూడవ ఫారం చదువుతున్నాను. మా స్కూలుకు చాలి

నంత పెద్ద బిల్డింగు లేనికారణంచేత మా క్లాసులు కొన్ని చుట్టూ మిడతలల్లిన పాకల్లో జరుగుతాయి. ఆ మిడత సందుల్లోనుంచి బయట ఏం జరుగుతున్నదీ చూడవచ్చు. ఆ రోజు వాచరుగా కృష్ణశాస్త్రి మాస్టారు వచ్చారు. పరీక్ష మొదలు పెట్టి గంట అయింది. మేము పరీక్ష వ్రాస్తున్న పాకలోకి పెద్ద కోలాహలంగా కేకలు వినిపించాయి. ఈలోగా ప్యూన్ వచ్చి మాస్టారు చెవిలో ఏదో చెప్పాడు. ఒక్క ఊపులో మెరుపుతీగలా బయటకు పరుగెత్తారు మాస్టారు. తర్వాత మాకు తెలిసిన విషయం ఏమిటంటే—పరీక్షలు ముగించుకుని పనీపాటా లేక తిరుగుతున్న మా స్కూలు ఫైనలు విద్యార్థులు, ఇంకా కొంతమంది బయట పిల్లలు పరీక్షలు వ్రాస్తున్న వాళ్ళకు తడిక సందుల్లోనుంచి కాపీలు ఇస్తున్నారట. ఇది చూచిన కేశవరావు మాస్టారు, శేషగిరిరావు మాస్టారు తిట్టారట. దానితో మాటామాటా పెరిగిందట. "ఇలారండి, మిమ్మల్నేంచేస్తామో!" అన్నారట. దానితో వాళ్ళ ఆవేశంగా బయటకు వెళ్ళారట. పక్కనే ఉన్న బండి చిరుతలు తీసుకుని మా మాస్టార్లిద్దరినీ కొట్టారుట.

మాస్టార్లందరూ గుమిగూడారు. వివాదం తారస్థాయిలో జరుగుతున్నదట. కృష్ణశాస్త్రి మాస్టారు అక్కడకు ప్రవేశించి వాళ్ళను విడదీసి, ఆ విద్యార్థుల వంక అతి తీక్ష్ణంగా చూచారట. "మీ కోపం పోయేదాకా నన్ను కొట్టండి" అన్నారట. సిగ్గుపడిన కుర్రాళ్ళు తలవంచుకుని వెళ్ళిపోయారట.


ఆయనది ఎదురులేని వ్యక్తిత్వం. ఒకసారి స్కూలుఫైనలు పరీక్షకు మాస్టారు వాచరుగా వెళ్ళారు. నేర్పుగా కాపీచేస్తున్న ఒక అబ్బాయిని పట్టేశారు. అతను మాస్టారి వంక పొగరుగా చూచి, "కాపీ మర్యాదగా ఇచ్చెయ్యి. లేకపోతే బయటకు వస్తే నిన్నేంచేస్తానో నాకేతెలియదు" అన్నాడుట. ఒళ్ళు మండిన మాస్టారు దవడ పగిలేలా లెంపకాయకొట్టి, "బయటకాదు. ఇక్కడచెయ్యి, నన్నేంచేస్తావో!" అన్నారుట.

ఆ రోజు సాయంత్రం మాస్టారు స్కూలు నుండి వస్తుంటే ఆ విద్యార్థి మాస్టారు కాళ్ళ మీద పడి, "మాస్టారూ! క్షమించండి. రెండేళ్ళ క్రితం మీరు ఇచ్చిన శిక్షలాటి శిక్షయిచ్చి, నా పరీక్ష పేపరుమీద కాపీ అని వ్రాయకుండా, నన్ను రెండేండ్లపాటు డిబారు చెయ్యకుండా ఉంటే నేనీపాటికి పాసయ్యేవాడిని. లెంపకాయ తోసరిపెట్టిన మీరు మంచివారు, మాస్టారూ" అని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడట. అతనిని మాస్టారు అతి ప్రశాంతంగా పైకిలేవదీసి, "పొరపాట్లు చెయ్యడం మానవునికి అతిసహజం" అంటూ భుజం తట్టి చిరునవ్వు నవ్వారట.

అయితే ఇంత తెలివితేటలతోనూ, మంచితనంతోనూ నడుచుకునే మాస్టారు ఒక్క పరమ సత్యాన్ని గ్రహించలేక పోయారు.

నాలుగవ పీరంలో మాస్టారు మాకు సోషల్‌కు వచ్చేవారు. మూడవపీరం నుండే మాస్టారి ప్రతిభను గురించి వింటున్న నాకు మాస్టారంటే ఎంతో పూజ్యభావం కుదిరింది. ఆయన నాకు ఆదర్శమూర్తి. నిజంచెప్పద్దూ? మాస్టారి సౌందర్యమే నన్ను ఎక్కువ ఆకర్షించింది. ఆయన పీరియడ్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే దాన్ని.

మాస్టారు చెప్పేపాఠం వినడంకన్నా ఆయన ఎర్రగులాబీలవంటి పెదవుల కదలికనూ, ఛాక్ పీస్‌తో వ్రాసే తెల్లని పొడవైన వేళ్ళనూ చూస్తూ కూర్చోవడం నాకు అమిత ఇష్టం. పుష్యరాగం రాయిగల ఉంగరం మాస్టారి శరీర కాంతితో పోటీచేయలేక వెలవెలపోయేది. తెల్లగా, సన్నగా, పొడవుగా, అందంగా ఉండే మాస్టారు తెల్లని పాంటు, షర్టు వేసుకున్నప్పుడు మరింత మెరిసిపోయేవారు. తీక్ష్ణమూ, విశాలమూ,



మిథునం

చిత్రం—వై. బాలయ్య (బాండ్లపూర్)

చురుకూ, అందమూ ఉన్న కళ్ళు చూస్తుంటే ప్రపంచాన్నే మరిచిపోయేదాన్ని. విజ్ఞానంతోవెలిగే మాస్టారి లలాటం అగ్ని శిఖలా మెరిసిపోయేది. మాస్టారు ముఖంమీద చెదురు మదురుగా పడి నాట్యంచేసే ఉంగరాల జుట్టంటే నాకు ప్రాణం. ముందుకు పడే జుట్టును వెనక్కు నెట్టుకుని చిరాకుపడే మాస్టారిని చూస్తే ముచ్చటనిపించేది.

ఒక్క మాటలో చెప్పాలంటే మాస్టారిని నా హృదయపూర్వకంగా ఆరాధిస్తూండేదాన్ని. అది ఎలాటి ప్రేమో అర్థంచేసుకోలేని పసి వయస్సు. ఆ మాస్టారంటే నాకు ఇష్టం. అంతే. అంతవరకే తెలుసు నాకు. మాస్టారి చిరునవ్వుచూస్తే చందమామను చూచిన సముద్రంలాగా ఉప్పొంగిపోయేదాన్ని. మాస్టారి ప్రతిచేష్ట, ప్రతి మాటా నా హృదయంలో గిలిగింతలు పెట్టేవి. కానీ ఇంత అభిమానం, అనురాగం, ఆప్యాయత పెంచుకున్న నా హృదయానికి మాస్టారు పెద్ద ఆఘాతం కలిగించారు. నా సున్నితమైన మనస్సును విరిచి ముక్కలుచేసి పారేశారు. పాలకడలివంటి నా హృదయంలో హాలాహలం నింపేశారు. నా పసితనపు మమత అనే తోటను సమూలంగా ధ్వంసం చేసిపారేశారు. అధికంగా ప్రేమించేవారికి, ద్వేషం కూడా అధికంగానే ఉంటుంది. ఆ నాడు జరిగిన సంఘటన నన్ను పూర్తిగా మార్చివేసింది.

పాఠం చెబుతున్న మాస్టారు హఠాత్తుగా ఆగి, ప్రశ్నలు అడుగుతున్నారు. అది నాకు తెలియదు. మాస్టారి కళ్ళతో దోబూచులాడుతున్న అందమైన నల్లని ఉంగరాన్ని తన్మయంగా చూస్తున్నాను.

"నువ్వు, నళినీ!" అన్నారు. నా పేరు వినపడేసరికి అనంతాకాశంలో విహంగంలా విహరిస్తున్న నా హృదయం హఠాత్తుగా మేల్కొంది. అయోమయంగా నిలబడి మాస్టారి ముఖంలోకిచూస్తూ ఉండిపోయాను. తీక్ష్ణంగా నా వంక చూచారు. ఆ తీవ్రతను భరించలేని నా కళ్ళు కిందికి వాలిపోయాయి. మాస్టారు ఏం ప్రశ్న అడిగారో నాకు తెలియదు. మాస్టారు ప్రశ్నకు జవాబు చెప్పలేనంత తెలివి తక్కువదాన్నికాను. క్లాసంతా అప్పటికే నిశబ్దమైపోయింది. 'మాస్టారు అడిగిన ప్రశ్న తెలిస్తే ఎంత బాగుండును!' నా హృదయం దడదడా కొట్టుకుంది. నేను చాలా అభిమానధనురాలిని. అందుకే మాస్టారు తిట్టిన తిట్లకు నా హృదయం తూట్లుపడి, ఛిన్నాభిన్నమైపోయింది.

"ఏమిటా పరధ్యానం? ఏ లోకంలో ఉన్నావు? చదవడం మానేసినట్లున్నావు. ఇలా అయితే

ఎక్కువ పొడుగవండి



క్రొత్త శాస్త్ర పద్ధతుల తోను, వ్యాయామముల తోను ఎక్కువ పొడుగవండి. స్త్రీ పురుషుల కెల్లరకు తగినవి.
వివరములు ఉచితం.

Total Health, Azad Market, (A PV) Delhi-6.

తెల్ల వెంట్రుక లుండవు

హెయిర్‌డైతో కాదు. సెంటు చేర్చబడిన మా ఆయుర్వేద తలనూనె తెల్ల జుట్టును నిగనిగలాడే నల్లజుట్టు చేస్తుంది. ఇది మెదడుకు, కళ్ళకు టానిక్కు. ఒకసారి వాడి చూడండి. మీరు పూర్తిగ సంతృప్తి పొందుత రు. వెల రు. 10/— పూర్తి కోర్సు రు. 25/—

SHYAM AYURVED BHAVAN, No. 52, P.O. Katri Sarai (Gaya).

# క్షమించానన్నండి, మాస్టారూ!

పొనవుతావా? ఇంత చిన్న ప్రశ్నకు, ఇప్పుడు పాఠంలో చెప్పిన దానికి సమాధానం ఇవ్వలేని దానివి ఏం పాసవుతావు? చదువు మానేసి ఇంట్లో పనీ, పాటా చేసుకుంటే మంచిది.'' మాస్టారు అనే ఒక్కొక్క మాటా ఒక్కొక్క ఈటెలా నా హృదయానికి తగులుతున్నది. అవి తిట్లు కావు. నా మీదకు గురిచూచి విసిరిన పదును కత్తులు. అబ్బా! భరించలేని మాటలవి. 'నేనం తగా ప్రేమించే, ఆరాధించే మాస్టారేనా నన్నిలాటి మాటలన్నది! ఎంత పరుషంగా మాట్లాడారు! ఎందుకు, నా మీద మాస్టారికి అంతకోపం?' అప్రయత్నంగా కళ్లలో నీరుచిమ్మి, చెంపలు తడిసిపోయాయి.

నా కన్నీళ్ళుచూచిన మాస్టారు మరింత కుపితులయ్యారు.

"ఈ ఆడవాళ్లకు నీళ్లకుండ, గంగానది నెత్తిన ఉంటాయి. కాస్త చిన్నమాటంటే చాలు, కళ్ళు చెరువులవుతాయి"అన్నారు. క్లాసంతా గొల్లుమంది. నా ముఖం అవమానంతో జేవు రించింది.


"నువ్వు చెప్పు, కాళిందీ" అన్నారు. బెల్లం కొట్టిన రాయిలా చూస్తుండిపోయింది కాళింది. జవాబుకోసం నిరీక్షించిన మాస్టారు "చదవక పోతే ఎలా, కాళిందీ? బాగా చదువమ్మా" అన్నారు, కాళింది వంక ఆప్యాయంగా చూస్తూ. లేకపోతే ఆప్యాయంగా చూశారని ఆ సమయంలో అనిపించిందేమో నాకు. చెప్పలేను.

ఈ పొరి నా పరిస్థితి వర్ణనాతీతం. కాళింది, నేను ఒకే క్లాసు పిల్లలం. ఒకే ప్రశ్నకు జవాబు చెప్పలేదు. అయితే ఇద్దరికీ లభించిన శిక్ష వేరు. మాస్టారు కాళిందిని మృదుమధురంగా మంద లించారు. నన్ను— మొదిమొనల పదును రాళ్ళ మాటలు విసిరి బాధించారు. 'నేను ఎందులో తక్కువ? మాస్టారికి కాళింది అంటే ఎందుకు అంత అప్యాయత? అవును, కాళింది అందగత్తె. అందుకే మాస్టారి దృష్టి ఎప్పుడూ కాళింది మీదే ఉంటుంది. నేనంటే మాస్టారికి ఇష్టం లేదు. కాళింది అంటేనే ఇష్టం.' ఈ భావన నా హృదయంలో గాలంలా గుచ్చుకొని బాధ పెట్టింది.

"నీకు నిలువుజీతమెంత?" మాస్టారికంఠం తిరిగి వినిపించింది. కంగారుగా మాస్టారు ముఖం లోకి చూచాను. క్లాసుపిల్లలలోనుంచి నవ్వని నవ్వులు వినిపించాయి. "కూర్చోమంటే కూర్చో వేం?" మాస్టారి కంఠంలో కటుత్వం ధ్వనిం చింది.

గబుక్కున సీట్లో కూలబడ్డాను. ఇంటికి వచ్చి నేనెంతసేపు ఏడ్చానో నాకే తెలియదు. నా

చార్మిస్ మీ ముఖవర్చస్సును మనోహరముగా చేస్తుంది.



ఉత్సాహవంతులుకండి...
లాలిత్యం పొందండి...
రోజంతా
శోభచేకూర్చుకోండి!

చల్లని, సేదదేర్చే చార్మిస్ మీకు రోజంతా శోభచేకూర్చుటలో సహాయపడుతుంది. చార్మిస్‌యొక్క ఆనందప్రదమైన వాసన మిమ్మల్ని సేదదేర్చుటలో యింద్రజాలములా పనిచేస్తుంది—మిమ్మల్ని ఉత్సాహ వంతులను చేస్తుంది...మిమ్మల్ని అందముగా మనోహరముగా కనపడేలా చేయుటలో సహకరిస్తుంది.

చార్మిస్
టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది

CHTP.G.11.TEL

హృదయంలో మాస్టారంటే ఉన్న పూజ్యభావం నశించింది. ఏ మూలో ద్వేషభావం అంకురించింది. కానీ ఆ అంకురం తొందరలోనే మానుకట్టి మహావృక్షమైపోయిందని నాకు తెలియదు.

ఆ మర్నాడు మాస్టారు పేపర్లు ఇస్తున్నారు. ఏమైనా సరే మాస్టారి ముఖంలోకి చూడకూడదనుకున్నాను. విజయ, నేను చుక్కలదాడి ఆడుకోవడం మొదలు పెట్టాము.

"నళినీ" అని పిలిచారు. చప్పున సీట్లోనుంచి లేచివెళ్ళి పేపరు తెచ్చుకున్నాను. ఆ సబ్జెక్టు అంటే ముందు రోజుతోనే అసహ్యం పుట్టింది నాకు. పేపరు తీసి మార్కులు చూడ్డామన్న ఆసక్తికూడా లేదు. బల్లమీద అలానే పడేసి మళ్ళీ నా ఆటలో మునిగిపోయాను.

"ఫస్టుమార్కెంత, మాస్టారూ?" అని ప్రశ్నించా డొక విద్యార్థి.

"నళినిది. 74. సెకండుమార్కు కుటుంబరావుది. థర్డుమార్కు కాళిందిది."

కాళింది పేరు వింటూనే ఉలిక్కిపడ్డాను. కాళిందికే సబ్జెక్టులోనూ 20 మార్కులు మించి రావు. అలాటి ఆడపదార్థానికి థర్డుమార్కా! ఒకసారి కాళింది పేపరు చూడాలనిపించింది. పేపరడిగి తీసుకున్నాను. కాళిందిది థర్డు మార్కు అయినా 45 మార్కులే వచ్చాయి. ప్రతి ప్రశ్నకూ ఎన్ని మార్కులువేశారోచూచాను. నా పేపరుతో పోల్చాను. కాళింది మొత్తం తొమ్మిది ప్రశ్నలకుమాత్రమే జవాబులువ్రాసింది. జవాబులు ఏమంత సంతృప్తికరంగా లేవు. అయినా పూర్తి మార్కులు పడ్డాయి. నేను 18 ప్రశ్నలకు సమాధానాలు పూర్తిగా, సంతృప్తికరంగా వ్రాశాను. అయినా నాకు 74 మార్కులే వచ్చాయి. కాళిందికి ఇచ్చినట్లు నాకుకూడా మార్కులు ఇస్తే తప్పక 90 వచ్చేవి. ఈ అన్యాయాన్ని, పక్షపాతాన్ని మనస్సులోనే అసహ్యించుకుని కాళింది పేపరు కాళిందికి ఇచ్చేశాను.

మాస్టారు అంటున్నారు: "ఈసారి ఎవరూ పేపర్లు సంతృప్తికరంగా వ్రాయలేదు. వచ్చే హాఫ్—ఇయర్లీ పరీక్షలలో మీకందరికీ 50 మించాలి. ఈ సారి ఫస్టు మార్కువచ్చినవారికి ప్రైజు ఇవ్వదలుచుకున్నాను. ఏం, కాళిందీ, మరి నీకు ఫస్టుమార్కు వస్తుందా? బాగా చదివి తెచ్చుకుంటావా?" మాస్టారు అడిగిన ప్రశ్నకు కాళింది ముసిముసిగా నవ్వుతూ సిగ్గుపడుతూ వింటుంది.

నా హృదయం ఈర్ష్యతో, అవమానంతో మండిపోయింది. 'మాస్టారు నన్ను ఒక్కసారి మెచ్చుకోకూడదూ? నేనెంతో సంతోషిస్తాను! కాళిందికి నాలో సగం మార్కులు వచ్చేసరికి అంతలా పొగుడుతారా? ఇంత అందమైన మాస్టారికి అంత కుళ్ళు ఎందుకు? అంత పక్షపాతం ఎందుకు? నన్నుకూడా ఎందుకు మెచ్చుకోకూడదు? ఒక్కటిమాత్రం నిజం. కాళిందితో అందానికి పోటీ పెడితే నేను కాలి గోటికి కూడా పోలను. మరి, తెలివితేటల్లో వందమంది కాళిందులను జయిస్తానే! ఏ సబ్జెక్టులోనైనా, ఎప్పుడైనా నాదేగా ఫస్టుమార్కు? నా తెలివితేటలు చూచి ప్రతి మాస్టారూ నన్నంత గౌరవంగా చూస్తారే ఈ మాస్టారికిమాత్రం నేనంటే ఎందుకంత ఇది?' నా హృదయం దావానలం లాగా దహించుకుపోయింది.

మాస్టారి ముఖం చూడకూడదనుకున్నాను. రెండు రోజులు చూడకుండానే గడిపాను. మాస్టారు క్లాసులో విసిరే ఛలోక్తులకు నవ్వకూడదనుకునే దాన్ని. నా మనస్సు ఊరుకున్నా నా హృదయాంతరాళాలు పగలబడి నవ్వేవి. 'మాస్టారూ, నన్ను ఒక్కసారి మెచ్చుకోండి, మిమ్మల్ని క్షమిస్తాను!' అనుకునేదాన్ని. అబ్బే! కనీసం నా వంకకూడా చూచేవారు కాదు. మాస్టారి దృష్టిలో ఎప్పుడూ కాళిందే. పాఠం చెబుతున్నంతసేపూ కాళిందివైపు చూస్తూ చెప్పేవారు. ఎంత హెడ్‌మాస్టారి అమ్మాయి అయితేమాత్రం అంత ఇదా? ఎంత అందగత్తెఅయితేమాత్రం అంత అభిమానమా? మాస్టారు కాళిందిని పొగిడినప్పుడూ, ఆప్యాయంగా చూచినప్పుడూ మనస్ఫూర్తిగా మనస్సులోనే ఏడ్చేదాన్ని. మనస్సులోనుంచి బయటకురాని ఏడుపది. కుమిలించి కమలగొట్టే ఏడుపు. రోజురోజుకు మాస్టారంటే నాలో ద్వేషభావం పెరిగిపోవడం మొదలుపెట్టింది. ఏదో చెయ్యాలి. అప్పుడుగాని నా ద్వేషం, పగ చల్లారవు.

బాబూ! నువ్వు ఫిజిక్సు చదువుకున్నావు కదూ? అందులో న్యూటన్ చెప్పిన 'లాస్ ఆఫ్ మోషన్' ఉంది. అందులో మూడవ సిద్ధాంతం— 'ప్రతి పనికీ తద్వ్యతిరేకమైన సమానమైన ప్రతిక్రియ ఉంటుం'దని. ఆ సిద్ధాంతం జీవితానికే అన్వయిస్తుంది. మాస్టారు కాళింది మీద చూపే పక్షపాతానికి నాలో సంచలనం కలగడం మొదలుపెట్టింది. ఏదో ఒకటి చెయ్యాలి. చేస్తే కానీ నా కోపం, నా ద్వేషం చల్లారేటట్లు లేవు. చాలా రోజులు ఆలోచించాను. చివరకు హఠాత్తుగా మెరుపుతీగలాటి ఆలోచన వచ్చింది. ఎప్పుడు తెల్లవారుతుందా, ఎప్పుడు స్కూలుకు వెళ్తానా? అని కాచుక్కూర్చున్నాను.

తెల్లవారింది. స్కూలుకు వెళ్ళబోయే ముందు బస్తాలో నుంచి రెండు బొగ్గులు తీసుకుని జామెట్రీ బాక్సులో వేసుకుని ఒక గంటముందే స్కూలుకు పరుగెత్తాను. మా స్కూల్లో ముందువైపు కొన్ని పాకలు, ఒక పెద్ద భవనం, చిన్నతోట; వెనకాల పెద్ద ఆటస్థలం ఉన్నాయి. భవనం వెనకాలకు వెళ్ళాను. అర్థంకాని భయంతో చేతులు వణికాయి. గుండెలు దడదడా కొట్టుకున్నాయి. స్కూల్లో ఒక్క పిట్టకూడాలేదు. తోటమాలి ముందువైపు మొక్కలకు నీళ్ళు పెడుతున్నాడు. నన్నెవ్వరూ చూడటంలేదని నిర్ధారణ చేసుకుని తెల్లని గోడమీద మసిబొగ్గుతో 'కాళింది—కృష్ణశాస్త్రిమాస్టారు'అనివ్రాసేశాను. బొగ్గు అవతల పారేసి చేతులు దులుపుకున్నాను. ముఖం అంతా చెమట పట్టేసి, ఉక్కిరి బిక్కిరి అయిపోయాను. ఒక్కక్షణంసేపన్నా అక్కడ నిలబడకుండా పరుగెత్తుకుంటూ ముందువైపు వచ్చాను.



కావడి

చిత్రం — బి. సత్యలింగం (విజయనగరం)

పొరపాటు పని చేస్తున్నానని నా అంతరాత్మ ఘోషపెట్టింది. 'ఇంత మిత్రద్రోహమా!' అని నా హృదయాంతరాళాలు గోలపెట్టాయి. 'ఇంతగా ప్రేమించిన నీ మాస్టారికి నీ విచ్చే గురుదక్షిణ ఇదా?' అని నా హృదయం విలపించింది. 'పోనీ, వెనక్కు వెళ్ళి చెరిపేద్దామా?' అనుకున్నాను. 'అమ్మో! స్కూలుకు టైం అయిపోయింది. పిల్లలు ఒక్కొక్కళ్ళే వచ్చేస్తున్నారు. ఇప్పుడు వెళ్ళి చెరిపేస్తే ఇంకేమైనా ఉందా? నేను వ్రాసినట్లు తెలిసిపోదూ? నా పరువూ, ప్రతిష్ఠా గంగలో కలిసిపోవూ? అయినా నేను వ్రాసినట్లు ఎవరికి తెలుసులెదూ' అని సరిపెట్టుకుందామని చూచాను. తెలియని ఆందోళనతో బాధపడ్డాను.

మామూలుగానే మాస్టారి పీరియడువచ్చింది. ఎప్పటి చిరునవ్వుతో క్లాసులో అడుగుపెట్టారు. పగతీరిన హృదయంలో సంతాపం చోటు చేసుకుంది. మాస్టారి ముఖంవైపు చూడలేకపోయాను. పాఠం వినలేక పోయాను. చివరకు నవ్వుతూ పలకరించే కాళిందికి సమాధానం కూడా చెప్పలేకపోయాను. చాలా అపరాధం చేసినట్లు లనుకోవడం మొదలు పెట్టాను. నా హృదయంలో రేగిన, రేగుతున్న తుఫాను ఎవరికిమాత్రమేం తెలుసు గనక? ఆ రోజు సాఫీగా, మరే విషయాలూ లేకుండా గడిచింది.

మర్నాడు జరిగిన విషయమే వజ్రాఘాతంలా తగిలింది. మాస్టారు ఎంతమంచివారైనా, ఇంకా నాలాటి శత్రువులు చాలా మందే ఉండిఉండాలి. లేకపోతే స్కూలు భవనం వెనుక గోడల నిండా, మా బోర్డు నిండా ఎందుకు వెలుస్తాయి— కాళింది, మాస్టారుల పేర్లు జోడుగా? జరిగిన పొరపాటుకు నాలిక కరుచుకోకుండా ఉండలేక పోయాను. ఈ నిప్పులేని పొగను పుట్టించింది నేనేగా? స్కూల్లో పిల్లలందరూ కృష్ణశాస్త్రి మాస్టారిని, కాళిందిని గురించి గుసగుసలాడడం మొదలు పెట్టారు. ఈ పాపానికి ఒడిగట్టిన నేను, ఇంత పెద్దకథకు నాయకురాలినైన నేను

## డాక్టర్ వృత్తి చేయండి!



ఇంట్లో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థనుంచి హోమియోపతిలో మూడు అత్యున్నతమైన డిగ్రీలు, ఎం.డి.హెచ్., ఎం.ఎస్.పి. (హోమియో) గోల్డు మెడలిస్ట్ పొందండి. పేర, డబ్బు గడించండి. ఉచితప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

IMPERIAL HOMEOPATHIC COLLEGE
(APW), Jammu Tawi-12.

## మంచి పుస్తకాలు

అధ్భుత హాస్యకధలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకధలున్నగొప్పపుస్తకం వెల రూ 3-50
చేతిపనులు: పరిమళాలు, విలాస వస్తువులు వివిధ మందులు, ఎన్నోరకాలు, సులభంగా చేసే మార్గాలు రూ 3-50
జీవిత రహస్యాలు: మీ దాంపత్యసుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ 3-50
అమ్మక రహస్యాలు: వ్యాపారంద్వారా మంచి లాభాలతో ధనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6-00
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలసినవి వి.పి పోష్టులో పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర.

## సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామాలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించ బడ్డాయి! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి, గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చో నక్కర్లేదు. ఈ నాడు పామాలీవ్ లవండర్ టాల్కుతో, దానిలో కలిసిన సువాసనలతో మిమ్మల్ని మురిపెత్తుకో గలరు. పామాలీవ్ లవండర్‌ను వస్తు అంతా జల్లుకొని సొగసుగా వుండండి.

**పామాలీవ్ లవెండర్ టాల్కుతో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి**




**ఇంకా లభ్యమయ్యేది పామాలీవ్ టాల్కం డీలక్స్—17 పరిమళముల సమ్మేళనము**

PT.G.7.TEL.


# క్షమించానసండి, మాస్టారూ!

కిమ్మనక ఊరుకున్నాను. ఆ రోజు మాస్టారి ముఖం అవమానంతో ఎర్రబడింది. రోజూ నవ్వించే మాస్టారు ఆ రోజు పాఠం పూర్తి అయిందనిపించి వెళ్ళిపోయారు. అయితే పసిపిల్లలాంటి మా కాళిందికి అందం ఉంది కాని హృదయం లేదు. మనస్సు ఉందికానీ మనసంలేదు. నిజం చెప్పాలంటే తనేక బుద్ధిహీనం. బాధ పడటం కూడా తెలియదు. సంబరంగా చూసినట్లు ఆ పెర్వవంక తనూ చూసింది. మరేమీ మాట్లాడలేదు. తన మనస్సులో ఏముందో నాకు తెలియదు. ఒకటిమాత్రం నిజం. మాస్టారు బాధపడినందుకు తనూ బాధపడింది. అందుకుమించి ఆ పిల్ల హృదయంలో ఆవేదన లేదు.

కాలప్రవాహంలో ఈ నిప్పు చల్లారిపోతే బాగుండిపోను. ఎలా చల్లారుతుంది? మండిపడిన జీవితాలు మండిపోవడానికి పుట్టిందా? రోజులు వారాలుగా, నెలలుగా, సంవత్సరాలుగా దొర్లిపోయాయి. నాలుగవ ఫారం, ఐదవఫారం పూర్తి అయ్యాయి. స్కూలు ఫైనలులోకి వచ్చాము. మాస్టారు కాళిందికి ట్యూషను చెబుతున్నారనే మాట స్కూల్లో పొక్కిపోయింది. అప్పటికే కాళింది ప్రియుడు అనే బిరుదుతో సత్కరించారు మాస్టారిని, విద్యార్థులు. మాస్టారిని, అలాపిలిచినప్పుడల్లా నేను బాధతో మెలికలు తిరిగిపోయేవాడ్ని. నన్ను మెచ్చుకోలేదనే బాధ తప్ప, నాలో ప్రత్యేకించి మాస్టారంటే మరేకోపమూ లేదు. కనీసం మాస్టారు నాతో అప్పుడప్పుడూమాట్లాడినా నేనింత పెద్దపని చేసేవాడ్ని కాదు.

స్కూలుఫైనలు పరీక్షలైనాయి. మేనెలలో కాళింది వివాహమయింది. ఫలితాలు వచ్చింది. నేను 440 మార్కులతో స్కూలు రికార్డ్ బ్రేక్ చేశాను. కాళింది 230 మార్కులతో పాసయింది. కాళింది ఇంకా అత్తవారింటికి వెళ్ళలేదు. నాన్న స్నేహితులకు పార్టీ చేసుకోమంటే పార్టీకి పిలుద్దామని వాళ్ళింటికివెళ్ళాను.

వరండా దాటి హాల్లోకి ప్రవేశించబోతున్న నన్ను పడమ పక్క గదిలో నుంచి వినిపించిన సంభాషణ కట్టిపడేసి, కదలకుండా చేసింది. ఆ కంఠాలు రెండూ— ఒకటి మా హెడ్‌మాస్టర్ గారిది, మరొకటి కృష్ణశాస్త్రి మాస్టారిది.

హెడ్‌మాస్టరుగారంటున్నారు: "మాస్టారూ, ఏడాది నిండే సరికి కాళింది తల్లిని పోగొట్టుకుంది. తర్వాత ఆమె పన్నెండేళ్ళు వచ్చేవరకు సవతి తల్లి ప్రాపకంలో పెరిగింది. ఆమె కాళిందిని సవతి తల్లిగానే చూసేది. కాళింది ఎప్పుడూ దిగులుగా, భయంగా ఉండేది. సవతితల్లి పెంపకం ఆమెను జ్ఞానశూన్యురాలిని చేసింది. మేమీ ఊరు వచ్చే ముందే నా రెండవభార్య చనిపోయింది

మీ ప్రతిభా విశేషాలు నన్ను ముగ్ధుడిని చేశాయి. అందుకే కాళిందిని విసుక్కోకుండా ప్రత్యేక శ్రద్ధతో చూడమన్నాను. కాళింది మీశిష్యరికంలో విజ్ఞానవంతురాలయింది. ఆమెను ఒక మనిషిగా తయారుచేసిన మీకు కృతజ్ఞత ఎలా చెప్పుకోవాలో తెలియడంలేదు, మాస్టారూ!" హెడ్ మాస్టరుగారి కంఠం గద్గద మయింది.

అంతలోనే మాస్టారికంఠం వినిపించింది. "మీరు పెద్దలు. కృతజ్ఞత చెప్పడం నన్ను చిన్నబుచ్చడమే అవుతుంది. ఆస్తి ఉన్నా తలిదండ్రుల భాగ్యానికి నోచుకోలేదు. తోబుట్టువుల ప్రేమకు నోచుకోని దౌర్భాగ్యుడిని. కాళిందిని చూచినప్పుడల్లా నా హృదయంలో వాత్సల్యం, ప్రేమ పొంగి పొరలేవి. బహుశా నాకో చెల్లెలు ఉంటే అంత ప్రేమగా చూచేవాడినేమో? ఒక అన్నగా నా అభిమానాన్ని ప్రకటించుకున్నాను. అంతే, మాస్టారూ! నేను చేసిందేమీలేదు."

చాటున నిలబడి వింటున్న నాకు కళ్ళు చీకట్లు కమ్మాయి. 'అయితే మాస్టారికి ఎవరూ లేరా? అందుకేనా, కాళిందిని అంతగా అభిమానించింది? కాళిందిని, మాస్టారిని ప్రపంచం దృష్టిలో ఎంత అసహ్యంగా చిత్రించాను! ఎంత నీచమైన సంబంధాన్ని కల్పించాను! ఎంత పొరపాటుపనిచేశాను! ఎంత పాపానికి ఒడిగట్టాను.'

'నన్ను క్షమించండి, మాస్టారూ!' మనస్సులోనే గొణుక్కొని కాళిందిని పిలవకుండానే ఇంటికేసి పరుగెత్తాను. రెండు మూడు రోజులెంతగానో ఏడ్చాను. నేను చేసిన పనికి ప్రాయశ్చిత్తంలేదు. మాస్టారికి అంత చెడ్డపేరు రావడానికి నేనే కారణం. మాస్టారి కాళ్ళమీద పడి జరిగినదంతా చెప్పి, క్షమార్పణ కోరుకుంటే? లాభంలేదు. పరిస్థితి చెయ్యిదాటిపోయింది. నేను చేసిన పాపం ఎవరికన్నా చెప్పి హృదయభారం తీర్చుకుంటే? అమ్మో! ఇంకేమైనా ఉందా? చేసినపాపం చెబితే తీరకపోగా ఎదురు చెప్పుదెబ్బలు వస్తాయి. ఇంత అల్లరికి నాయకురాలినని తెలిస్తే నన్ను చంపెయ్యరూ? నా హృదయం అగ్ని పర్వతంలా పశ్చాత్తాపంతో దహించుకుపోయింది. అంతులేని మానసిక క్షోభతో కుమిలిపోయాను.

నాన్నకు ఆ ఏడాదే విశాఖపట్నం బదిలీఅయింది. మారినస్థలం, కొత్త స్నేహితులు, కాలం నా గాయాన్ని కొంతవరకు మాన్పాయి. నేను కాలేజీలో చేరాను. మూడేళ్ళు గడిచిపోయాయి. నా స్నేహితులతో కలిసి సింహాచలం పిక్నిక్ వెళ్ళాను. సింహాచలం కొండమీద నా ఆప్తమిత్రురాలు, సహాధ్యాయిని విజయ కనిపించింది. విజయను గట్టిగా కౌగలించుకున్నాను. ఆనందంగా ఎన్నో కబుర్లు చెప్పుకున్నాము. అన్నీ చెప్పిన తర్వాత విజయ—"సళినీ! కాళిందిని మొగుడు వదిలి పెట్టేశాడుట!" అంది. నేను సంభ్రమంగా చూచాను.

"కాళిందీ ప్రియుడులేరూ, ఆ కృష్ణశాస్త్రి



ఖ్వాజా సాహిబ్ దర్గా (అజ్మీరు)

ఫోటో—ప్రభాకర్ మహాదిక్ (బొంబాయి-28)

మాస్టారు? ఎండ్రిను తాగి చనిపోయారు" అంది.

నాచెవుల్లో పిడుగులు వర్షించాయి. గుండెల్లో గునపం దింపినట్లనిపించింది. హృదయచలనం స్తంభించిపోయిందేమో ననిపించింది. నాకు తెలియకుండానే నా హృదయాంతరాళాల్లోనుండి వెక్కివెక్కి ఏడ్పు వచ్చింది. ముఖం రెండు చేతులతో కప్పుకుని ఘోరున విలపించాను. తాగినదానిలా పడుతూ లేస్తూ వచ్చి, అప్పుడే విశాఖపట్నం వైపు వెళ్ళుతున్న బస్సులో పడ్డాను. ఇంటికి ఎలా వచ్చి చేరానో నాకే తెలియదు. 'క్షమించండి, మాస్టారూ, నన్ను క్షమించండి. ఈ గాథ అంతటికీ కారకురాలిని నేను. కాళిందీ, ప్రియసోదరీ, నన్ను క్షమించు. నన్ను ఒక్కసారి క్షమించానని, మాస్టారూ!' ఇంటికి వస్తూనే మంచంమీద స్మృతి తప్పి పడిపోయాను. ఆ జ్వరం నన్ను నెల రోజులు మంచం దిగనివ్వలేదు. నేను 'మాస్టారూ! కాళిందీ!' అని కలవరించానని నాన్న చెప్పారు. నేను ఎంత విలపించినా వినిపించని లోకాలకు చేరుకున్నారు మాస్టారు. రెండు పండువంటి జీవితాలు నాశనం చేశాను. 'జీవితంలో నాకీ పాపానికి విముక్తి ఉందా? నాకు తగిన శిక్ష ఉందా! మాస్టారి కాళ్ళమీద పడి క్షమార్పణ కోరుకుంటే నాకు ఇంత మానసిక ఖేదం ఉండేదా? నేను హంతకిని. నన్ను ఒక్కసారి క్షమించాననండి, మాస్టారూ!' అనుకునేదాన్ని. గుర్తు వచ్చినప్పుడల్లా ఏడ్చేదాన్ని.

* * *

"రామకృష్ణా! ఇదీ ఈ దీనురాలి గాథ. పసిపిల్లల మనస్సులు ఎలా ఉంటాయో అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను, బాబూ. నీవు క్లాసులో అల్లరిచేసినప్పుడు విసుక్కున్నా ఆ నాటి సంఘటన జ్ఞాపకానికి వచ్చి నా మనస్సు కలిచివేసింది. అందుకే, బాబూ, పిల్లలను నేనెప్పుడూ విసుక్కోలేను" అన్నాను. రామకృష్ణ భుజంమీది తువ్వాలుతో కళ్ళు వత్తుకోవడం చూచాను. మౌనంగా అతనికి వీధిగదిలో వేసిన పక్క చూపించి పడకగది తలుపు వేసుకుని భారమైన హృదయంతో కల్యాణి ప్రక్కనే చేరాను—'ఒక్కసారి నన్ను క్షమించాననండి, మాస్టారూ!' అని గొణుక్కుంటూ. ★